




ఆ వ్యక్తిని చూసి క్షణం సంభ్రమం, మరుక్షణం వెల్లువలా ముంచెత్తిన ఆనందం, కొన్ని క్షణాల తరువాత ఆయన ఇక్కడున్నాడేమిటా అని షాక్!

"యాజీ..నువ్వు..నువ్వేనా?" ఉద్వేగంతో కదిలిపోతూ ఆనందమో, విషాదమో తెలియని భావం గుండెని కదిలించి కళ్ళు



# రెండు గూళ్ళు

హోతా పద్మినీదేవి

వర్షిస్తుండగా ఆ వ్యక్తిని గాఢంగా కౌగలించుకున్నాడు రమణమూర్తి.

"రమణా..నువ్వు.." ఆ ఆత్మీయమైన స్పర్శ..ఆ పిలుపులోని స్నేహభావం అతన్ని గుర్తుపట్టేలా చేసాయి.

మిత్రులిద్దరూ కొన్ని క్షణాలు ఒకరి కౌగిలిలో ఒకరు వుండిపోయారు. ఎవరు ఎవరిని ఓదారుస్తున్నారో తెలియదు. కొద్దిసేపటికి ఉద్వేగపు పొంగు చల్లారింది.

"నువ్వు ఇక్కడ..." అయోమయంగా అపనమ్మకంగా అడిగేడు రమణమూర్తి.


"బిడ్డలకి బరువైన నాలాంటి తండ్రులకి ఆశ్రయం ఇవ్వడానికే కదురా వృద్ధాశ్రమాలు పుట్టుకొచ్చాయి?"

"అంటే..రాజా.." ఎలా అడగాలో తెలియక, ఆగిపోయాడు.

తలపంకించాడు సోమయాజి.

"వాడిని నువ్వెంత ప్రేమించావు? నిన్ను ఈ స్థితిలో వదిలెయ్యాలని వాడికెలా అనిపించింది" ఆవేశపడ్డాడు రమణమూర్తి.

"వాడిని నేను కొడుకుగా స్వీకరించాను కానీ, వాడు నన్ను తండ్రిగా ప్రేమించలేకపోయాడు"



"నన్ను క్షమించరా!" దుఃఖం పొంగి వచ్చింది రమణమూర్తికి.

"దేనికి?"

"వాడు అలాంటి నీచుడవుతాడని తెలియక వాడిని పెంపకానికి ఇచ్చినందుకు"

"ఒక రకంగా వాడిని అలా తయారు చేసింది నేనేరా! నా వంశాన్ని నిలబెట్టే వంశోద్ధారకుడని అమిత గారాబం చేసి వాడిని నెత్తినెక్కించుకున్నాను. నాది ధృతరాష్ట్ర ప్రేమ అని తెలుసుకోలేకపోయాను"

"దౌర్భాగ్యుడు"

"నా జాతకంలో తండ్రి అయ్యే యోగం లేదని ఒక జ్యోతిష్కుడు చెప్పాడురా రమణా! అతను చెప్పినదానికి అర్థం ఇది అనుకోలేదు" విరక్తిగా నవ్వాడు సోమయాజి.

"నన్ను క్షమించరా! దీనికంతటికీ కారకుడిని నేను"

"మరోసారి క్షమాపణ కోరి మన మధ్యనున్న స్నేహాన్ని కించపరచద్దు. అయినా ఇంత తెలివి తక్కువగా ఎలా ప్రవర్తించావురా? మొత్తం ఆస్తినంతటినీ వాడికి ధారాదత్తం చేసి నీకంటూ ఏమీ మిగుల్చుకోకుండా.."

"వాడి మీదనున్న గుడ్డిప్రేమతో..గుడ్డి నమ్మకంతో..."

"నువ్వు అజయ్ కంపెనీ మీద వేసిన దావా ఏమయింది?" వున్నట్టుండి అడిగేడు రమణమూర్తి.

"కోర్టులో వుంది. నెగ్గుతాం అంటాడు లాయర్" నిరాసక్తంగా అన్నాడు సోమయాజి.

ఎవరి ఆలోచనలలో వాళ్ళు మౌనంగా వుండిపోయారు. రమణమూర్తికి గతం గుర్తుకొస్తోంది.


* * *

సోమయాజికి పెళ్ళయిన పదేళ్ళకే భార్య పోయింది. బంధువులు ఆయన్ని మళ్ళీ పెళ్ళి చేసుకోమని, తమ చెల్లెలినో, కూతురినో ఇచ్చి చేస్తామని ముందుకొచ్చినా, అతను పెళ్ళి వైపు మొగ్గు చూపలేదు. కారణం సంసార జీవితంపై విరక్తి కాదు. తనకి పిల్లలు పుట్టకపోవడానికి కారణం తనలోని లోపమని డాక్టరు గతంలోనే చెప్పాక తెలిసి తెలిసి మరో అభాగ్యురాలిని గొంతు కోసే సాహసం చెయ్యలేకపోయాడతను. అతను పెళ్ళిపట్ల విముఖత చూపగానే బంధువుల నుంచి మరో రకమైన వత్తిడి ఎదురయ్యింది. ఎవరినైనా దత్తత తీసుకోమని. ఎవరినో ఏమిటి వాళ్ళ పిల్లలనే ఇస్తామని బాహాటంగానే చెప్పారు కూడా.

అరకోటి విలువ చేసే తన ఆస్తి వాళ్ళని ఆకర్షించింది తప్ప వాళ్ళు తనపై అభిమానంతో ఆ సలహా ఇవ్వలేదని అర్థమైన సోమయాజి ఎవరినీ పెంచుకోనని తెగేసి చెప్పాడు.

ఒంటరితనం తన ఆస్తికి వారసులెవ్వరూ లేరనే చింత అతన్ని కృంగదీస్తున్నాయి. రమణమూర్తి దగ్గర తన మనసులోని బాధని దింపుకున్నాడు.

"పోనీ, ఎవరినైనా పెంచుకోరా?" అన్నాడు రమణమూర్తి.



నా బంధువుల్లో చాలామంది తమ పిల్లలని దత్తత ఇవ్వడానికి సిద్ధంగానే వున్నారు. కానీ వాళ్ళ ఆలోచన వెనుక స్వార్థం వుంది. వాళ్ళు కూడా నా ఇంట్లో తిష్టవేసి నా ఆస్తిని అనుభవించాలనే స్వార్థం. ఇంకో పదిమంది తిన్నా నా ఆస్తి తరిగిపోదు కానీ లేని పోని చికాకులు, సమస్యలు ఎదురవుతాయని భయం వేస్తోంది. చాలా భయం వేస్తోంది రమణా! నా చివరి క్షణాలలో నా గొంతులో గుక్కెడు నీళ్ళు పోసే దిక్కుండదని నేను చనిపోయాక నా కోసం రెండు కన్నీటిబొట్లు రాల్చే వాళ్ళుండరని తలచుకుంటే నా మీద నాకే జాలేస్తోంది" అతని స్వరంలో దుఃఖం గరగరలాడుతోంది.

రెండు క్షణాలు విచలితంగా అతన్నే చూస్తుండిపోయాడు రమణమూర్తి.

"నువ్వు కావాలనుకుంటే నీకు అభ్యంతరం లేకపోతే నా రెండో కొడుకు రాజాని పెంచుకో! నీ ఆస్తికి వాడిని వారసుడిని చెయ్యాలని కాదు. వాడు నీకు ఆసరా కావాలని అంటున్నాను" హఠాత్తుగా అతనలా అనగానే సంభ్రమానందాలతో ఉక్కిరిబిక్కిరయ్యాడు సోమయాజి.

"నీకేమయినా సందేహాలుంటే చెప్పు"

"అది కాదురా. చెల్లెమ్మని అడిగావా? అయినా నీకే పదిమంది పిల్లలున్నారని రాజాని నాకు దత్తత ఇస్తానంటున్నావ్?"

"మాకు, విజయ్ వున్నాడు కదురా!"

"దేవుడు ప్రత్యక్షమై అడక్కుండానే వరమిస్తానంటే కాదంటానా? అయినా నాకోసం నువ్వింత త్యాగం.." ఇంకా ఏదో అనబోతున్న సోమయాజికి మధ్యలోనే అడ్డుపడ్డాడు.

"త్యాగం కాదురా స్వార్థం! నా స్నేహితుడు ఆనందంగా వుండాలనే స్వార్థం"

* * *

రాజాని సోమయాజికి ఇవ్వడానికి భార్యని ఎలాగో ఒప్పించగలిగాడు కానీ, తను మానసికంగా సంసిద్ధుడవడానికి చాలా కష్టపడ్డాడు

## టైమ్ బాబూ టైమ్!

నిన్నటి వరకూ తమిళంలో అనుష్కని చాలామంది ఐరన్ లెగ్‌లా భావించి తమ సినిమాల్లో తీసుకోడానికి సాహసం చేసేవాళ్లు. కానీ ఇప్పుడు ఆమెతో సినిమాలు తీయాలని ఉబలాటపడుతున్న నిర్మాతలు ఎక్కువయ్యారు. కారణం- తెలుగులో బంపర్ హిట్టయిన 'అరుంధతి'. తమిళంలో 'రెండు' అనే సినిమా అట్టర్‌ఫ్లాప్ కావడంతో అనుష్కను పట్టించుకోని తమిళ నిర్మాతలు ఇప్పుడు 'అరుంధతి' సక్సెస్‌తో తమ దృష్టిని ఆమెపై సారించారు. క్రేజీ హీరోలు సూర్య, కార్తీక్, విజయ్‌లతో ఆమె మూడు సినిమాలు చేస్తోంది. అలాగే మరికొన్ని ఆఫర్లు కూడా ఎదురు చూస్తున్నాయిట.

రమణమూర్తి. రామలక్ష్మణుల్లా పెరిగిన రాజాని, విజయ్‌ని విడదియ్యడానికి అతను అనుభవించిన వేదన మాటల కందనిది. కానీ రక్తసంబంధం కంటే స్నేహ బంధానికే ఎక్కువ విలువనిచ్చాడు. భార్య కన్నీళ్ళు, తమ్ముడిని అంకుల్‌కి ఇవ్వద్దంటూ విజయ్ చేసిన మారాం, తను తప్పు చేస్తున్నాడేమో అని అంతర్మథనం...సోమయాజి కళ్ళలోని తృప్తి ఆనందాల ముందు అన్నీ ఓడిపోయాయి.

రాజాని సోమయాజితో పంపాక, అతను ఆ ఊళ్ళోనే వుంటున్నా రమణమూర్తి ఒక్కసారి కూడా అతని ఇంటికి వెళ్ళలేదు. రాజాని చూసి నిగ్రహించుకోలేని బలహీనత అతన్ని ఆ ఇంటికి వెళ్ళకుండా ఆపింది. ప్రతీరోజూ ఒక్కసారైనా కలుసుకోకుండా వుండలేని ఆ మిత్రులు కలుసుకుని కొన్ని నెలలయింది. తమ మధ్య రాకపోకలు యధాతథంగా జరుగుతుంటే రాజా సోమయాజికి ఎప్పటికీ చేరిక కాలేదని అతని భయం.

కాని సోమయాజికి దగ్గర కవడానికి రాజా అతననుకున్నంత కష్ట పడలేదు. డబ్బు ఎంత మహత్తు కలదో అది ఎంత మత్తు కలిగిస్తుందో, పదేళ్ళ వయసులోనే రాజాకి తెలుసు. స్కూలులో తన తోటి పిల్లలు ఖరీదైన బట్టలు వేసుకుంటే వాటి కోసం ఆశగా చూసేవాడు. మధ్యతరగతి తండ్రి తన కోరికలను తీర్చలేదని తెలుసుకున్నాడు. కానీ, ఇప్పుడు పెంపుడు తండ్రి ద్వారా వాడి కలలు సాకారమవుతున్నాయి. తను అడక్కుండానే అన్నీ అమర్చి పెడుతున్న సోమయాజి అంకుల్‌ని త్వరలోనే తండ్రిగా అంగీకరించాడు. డబ్బు లేకపోయినా వెలకట్టలేని ప్రేమని పంచిన తల్లిదండ్రులని, ఒకే ప్రాణంగా కలిసి పెరిగిన అన్నని త్వరలోనే మరచి పోయాడు. వాడి మనసులో నిక్షిప్తమై వున్న కోరికలు ఒక్కసారిగా రెక్కలు విప్పుకున్నాయి.

సోమయాజిలోని పితృహృదయం రాజాని చూసి ఉప్పొంగిపోతోంది. వాడు అడిగినవన్నీ కొనిచ్చి వాడిని కాలు కింద పెట్టనివ్వకుండా పెంచసాగాడు. రమణమూర్తి పెంపకంతో క్రమశిక్షణ కట్టుబాటు అనే పంజరంలో పెరిగిన వాడు సోమయాజి గారాబంతో వినీలాకాశంలో ఎగిరే స్వేచ్ఛా విహంగమయ్యాడు.

* * *

కాలభ్రమణంలో ఎనిమిదేళ్ళు గడిచిపోయాయి. విజయ్ ఇంజనీరింగ్ ప్యాసయి కేంపస్ సెలక్షన్‌లో విప్రోలో సెలక్టయ్యాడు. కొడుకు ఉద్యోగంలో చేరాడు



ఇంక వాడి పెళ్ళి చేసి బాధ్యత తీర్చుకుందామని రమణమూర్తి దంపతులు ఆశ పడుతున్న తరుణంలో విజయ్ యాక్సిడెంటులో మరణించాడనే వార్త పిడుగుపాటుగా ధ్వనించింది. రమణమూర్తి భార్య మొదలు నరికిన వృక్షాల్లా కూలబడిపోయారు. వారి పుత్రశోకంతో ఆ వీధి దద్దరిల్లింది. ఆ వార్త తెలిసిన సోమయాజి ఇంక ఆగలేక వున్న పాటున స్నేహితుడి దగ్గరకొచ్చాడు. ఆ ఇల్లంతా ఘనీభవించిన దుఃఖం, కరుడు కట్టిన నిశ్శబ్దం. వరండాలో స్తంభానికి ఆనుకుని కూర్చుని వున్న ఆ వ్యక్తి రమణమూర్తే నంటే నమ్మలేకపోయాడతను. పెనుతుపాను తాకిడికి నేలకొరిగిన మహావృక్షంలా వున్నాడతను. పట్టరాని దుఃఖంతో స్నేహితుడిని కౌగలించుకున్నాడు.

"యాజీ! భగవంతుడు నన్ను చాలా కఠినంగా శిక్షించాడురా! ఏనాటి పాపానికి శిక్షరా ఇది?" పసివాడిలా రోదిస్తున్న అతన్ని ఓదార్చడం సోమయాజి వల్ల కాలేదు.

"మమ్మల్ని భగవంతుడు ఎందుకిలా శిక్షించాడన్నయ్యా! మా బిడ్డని మాకు దూరం చేసి మా బతుకులని అంధకారం చేసాడు. ఇంక నేనెవరి కోసం బతకాలి భగవంతుడా! నన్నూ తీసుకుపో! ఈ బాధని భరించలేను" రమణమూర్తి భార్య వలవల ఏడుస్తోంది.

ఆ మాటలు సోమయాజి గుండెల్లో గుచ్చుకున్నాయి. తన కర్తవ్యమేమిటో ఆ క్షణంలోనే నిర్ణయించుకున్నాడు.

* * *

"ఏమిటీ! నన్ను మళ్ళీ ఆ దరిద్రంలోకి వెళ్ళమంటున్నారా?" రాజా అడిగిన తీరుకి సోమయాజి నివ్వెరపోయాడు.

"కొన్నాళ్ళు ఆయన కొడుకుగా మరికొన్నాళ్ళు మీ కొడుకుగా ఏమిటి నాటకం? నేను బొమ్మననుకుంటున్నారా? నాకు ఇష్టాయిష్టాలుంటాయని మరచిపోతున్నారా?"

"అది కాదు నాన్నా! పరిస్థితులు అలా వచ్చాయి. విజయ్ బ్రతికి వుంటే మన మధ్య ఈ ప్రసక్తే వచ్చేది కాదు. స్నేహబంధానికి విలువనిచ్చి నా కోసమని నిన్ను వదలుకున్న మా అమ్మ నాన్నలకి విజయ్‌ని శాశ్వతంగా దూరం చేసాడా

## హాయిగా వుంది

బాలీవుడ్‌లో బిజీ బిజీ తార కరీనాకపూర్ ఈమధ్య తెగ స్లిమ్ అయిపోయింది కదా! దానికి కారణం ఆమె డైటింగ్, ఎక్సర్‌సైజులు, యోగా వగైరా వగైరా అనే సంగతి అందరికీ తెలుసు. అయితే ఈ డైటింగ్ పుణ్యమాని కరీనాకి నాన్‌వెజ్ మీద పూర్తిగా విరక్తి కలిగిందిట. అసలు నాన్‌వెజ్ పేరే ఎత్తడం లేదట. మాంసాహారం మానేశాక ఎంతో హాయిగా అనిపిస్తోంది. నిజంగా శాకాహారం బెస్ట్ అంటోంది కరీనా. చూద్దాం ఎన్నాళ్ళో ఈ ముచ్చట. అలవాటైన నోరు కట్టేసుకోవడం అంటే కాస్త కష్టమేగా!

దేవుడు. వాళ్ళు మళ్ళీ మామూలు మనుషులు కావాలంటే నువ్వు కొడుకుగా వాళ్ళకి ప్రేమని పంచాలి" ఇంకా ఏదో చెప్పబోతున్న సోమయాజికి అసహనంగా అడ్డుపడ్డాడు.

"మీరు ఎన్నయినా చెప్పండి నాన్నా! రమణమూర్తిగారిని మళ్ళీ తండ్రిగా స్వీకరించడానికి నా మనస్సంగీకరించడం లేదు. వాళ్ళపై ఎంత జాలి వున్నా నన్ను కావాలని దూరం చేసుకున్న వాళ్ళపై జాలితో దగ్గరవలేను" నిష్కర్షగా చెప్పి కారు తాళాలు ఊపుకుంటూ బయటికి వెళ్ళిన రాజాని చూసి నిస్తేజుడయ్యాడు సోమయాజి.

★ ★ ★

రమణమూర్తి తన ఇంటి ఆవరణలోని చెట్లకి నీళ్ళు పెడుతున్నాడు. గేటు తీసుకుని లోపలికి వచ్చిన ఆ యువకుడిని చూసి అప్రయత్నంగానే చేతిలోని పైపుని వదిలేసాడు.

'అతను రాజా! అవును. వాడు తన కొడుకే! యిన్నేళ్ళయిన తర్వాతయినా గుర్తుపట్టగలడు. అదే ముఖం. ఏమీ మార్పులేదు. సోమయాజికి వాడిని పెంపకానికి ఇచ్చాక వాడిని మళ్ళీ ఇదే చూడ్డం.' కానీ, విచిత్రంగా కొడుకుని చూస్తే అతని గుండె ఉప్పొంగలేదు.

"నాన్నా!" రాజా గొంతులోని ఆప్యాయత కూడా కొత్తగానే వుందతనికి.

రాజా ఒక్కంగలో తండ్రి దగ్గరకొచ్చి ఆయన్ని చుట్టేసాడు. కొడుకుని దూరంగా జరిపి అతని ముఖంలోకి పరిశీలనగా చూస్తున్నాడు రమణమూర్తి. ఎర్రగా నిప్పుకణికల్లా వున్న కళ్ళు, కళ్ళ కింద సంచుల్లా వేలాడుతున్న చర్మం అతని అలవాట్లని చెప్పకనే చెబుతున్నాయి.

"నిన్ను చూసి చాలా ఏళ్ళయింది. చాలా ఎదిగిపోయావ్" నిర్లిప్తంగా మాట్లాడుతున్న తండ్రి ధోరణికి మనసులో బాధ కలిగినా పైకి మామూలుగానే అన్నాడు.

"బాగా పాడయిపోయావ్ నాన్నా! ఒంట్లో సరిగ్గా లేదా?"

"ఆ మాట నేను నిన్ను అడగాలి. నువ్వు చాలా పాడయిపోయావ్?" ఆ మాటలలోని శ్లేషకి రాజా ముఖం ఎర్రబడింది.

"రా! కూర్చో" వరండా మెట్లెక్కి కుర్చీని ఇవతలకి లాగుతూ అన్నాడు. రాజా చేతిలోని సూట్‌కేసుని పక్కన పెట్టి కూర్చున్నాడు.

"నన్ను చూసి పోదామని వచ్చావా?"

"కాదు. నీతో కలిసుందామని వచ్చాను"

"మరి మీ నాన్న..అదే.. సోమయాజి సంగతేమిటి?"

"ఆయన లేరు"

"పోయారా?"

"తెలియదు. కొన్నాళ్ళ క్రిందట నాకో ఉత్తరం వ్రాసిపెట్టి ఎటో వెళ్ళిపోయారు" ఇబ్బందిగా చూస్తూ అన్నాడు.

"ఆయనదంతా చాదస్తం. నేను డబ్బు ఖర్చు పెడితే ఇష్టం వుండదు."


"నిజమేలే! లక్షల కొద్దీ వున్న డబ్బుని చూస్తూ సంతృప్తిపడు, ఖర్చు పెట్టకు - అంటే ఎవరికైనా ఒళ్ళు మండుతుంది" అతని అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్టున్నాడు. క్షణం ఆగి అడిగేడు.

"మీ అమ్మ చనిపోయింది తెలుసా?"

"తెలుసు"

"కనీసం నువ్వు అప్పుడైనా ఈ ఇంటికి వస్తావనుకున్నాను. మీ అమ్మ విజయ్ కోసం కంటే నీ కోసమే ఎక్కువ ఏడ్చింది. చివరి క్షణాలలో కూడా నిన్నే కలవరించింది"

"అసలు నన్ను సోమయాజి అంకుల్‌కి ఎందుకు పెంపకానికిచ్చావ్ నాన్నా? నన్నెందుకు ఈ ఇంటికి దూరం చేసావ్?"



## మరో చాన్స్

శ్రియకి ఒక్కసారిగా బాలీవుడ్, హాలీవుడ్‌లలో అవకాశాలు వచ్చినా ఏమాత్రం ఫలితం లేకపోయింది. ఇప్పుడామెకి అక్కడా, ఇక్కడ సౌత్‌లోనూ చెప్పుకోదగిన ఆఫర్లు లేక డీలాపడివున్న సమయంలో ఆమెకి మంచి చాన్స్ చేతికి చిక్కింది. బాబీడియోల్ సరసన హీరోయిన్‌గా 'ఏక్' అనే హిందీ సినిమాలో అవకాశం వచ్చింది. ఇది తెలుగులో 'అతడు' సినిమాకి రీమేక్. గతంలో శ్రియ నటించిన హిందీ సినిమాల్లో ఆమెకి సరైన ప్రాధాన్యత లేకపోవడం, ఆ సినిమాలు ఫ్లాప్ కావడంతో ఎవరి దృష్టినీ ఆకట్టుకోలేకపోయిన శ్రియ- ఇప్పుడీ 'ఏక్'తో అయినా రాణిస్తుందేమో!

"నిజమేరా! తప్పు చేసాను. పిల్లలు లేరని తన ఆస్తికి వారసులు ఎవరని, తనకి వృద్ధాప్యంలో ఆసరా ఎవరుంటారని కుమిలిపోతున్న యాజీకి నిన్ను దత్తత నిచ్చి చాలా పెద్ద తప్పు చేసాను. పిల్లలు లేరనే బెంగ మాత్రమే వుండేది వాడికి. కానీ ఇలాంటి కొడుకుని ఎందుకు పెంపకానికి తీసుకున్నానా అని బాధపడే స్థితికి వాడిని తీసుకొచ్చిన వాడిని నేను."

రాజా ముఖం వెల వెల బోయింది.

"సర్లే! ఇంతకీ వాడి అదృష్టం అలా వుంది. ఇంతకీ నీ ఉద్దేశ్యమేమిటి? నువ్వు నా దగ్గర వుందామని వచ్చావా? నన్ను నీతో తీసుకెళ్తావా?"

"నీ ఇష్టం. నీకు ఏది మంచిదన్పిస్తే అది చెయ్యి"

"నాకెందుకో ఈ ఒంటరి జీవితమే బాగుందిరా. నా జాతకంలో కొడుకుల దగ్గర సుఖపడే రాత లేదనుకుంటాను. అందుకే నువ్వు విజయ్ చెరో రకంగా దూరమయ్యారు."


"మీ వయసుని బట్టి అయినా మీరలా మాట్లాడకూడదు. రేపు కాలు చెయ్యి వంగితే మీకు ఎవరు తోడుంటారు?" రాజా ఆయన్ని కన్విన్స్ చెయ్యదానికన్నట్టు అన్నాడు.

"ఆ విషయం ఇప్పుడే తోచిందా నీకు" అదోలా నవ్వేడు రమణమూర్తి. "మీ అమ్మ పోయి మూడేళ్ళు, ఈ మూడేళ్ళ కాలంలో నేను ఒంటరిగా ఎలా బ్రతికానో ఎప్పుడైనా ఆలోచించావా? అవున్లే! యాజీ నీకు అప్పగించిన ఆస్తిని చివరి రూపాయి వరకు నీ విలాసాలకి ఖర్చు పెట్టడానికి, మూడేళ్ళ కాలం పట్టింది. ఈ ఏరియా బాగా డెవలప్ అయి మన ఇంటి ఖరీదు బాగా పెరిగిందని తెలుసుకోవడానికి మూడేళ్ళు పట్టింది. కాని, నీకు తెలియనిది ఒకటి వుంది. నా స్వార్జితమైన ఈ ఇల్లు, నా పేర బ్యాంకులో వున్న డబ్బు అన్నీ నా తదనంతరం అనాథ శరణాలయానికి చెందేలా వ్రాసాను"

రాజాకి తండ్రి మాటలు అర్థమవడానికి, అర్థమైన విషయాన్ని జీర్ణం చేసుకోవడానికి రెండు నిముషాలు పట్టింది. తండ్రి దగ్గర నుంచి తనకి పైసా కూడా రాదని అర్థమవగానే విసురుగా ఆ ఇంటి గడప దాటాడు. వెళ్తున్న రాజానే చూస్తున్న రమణమూర్తి పెదవులపై విరిగిన పాలలాంటి నవ్వు కదలాడింది.

* * *

రాజాకి చేతిలో డబ్బులేక పిచ్చెక్కిపోతోంది. ఎలాగైనా రమణమూర్తిని మంచి చేసుకుని అతని ఇంట్లో స్థానం సంపాదించాలనుకున్నాడు. ఆయన నుంచి పైసా కూడా రాబట్టలేనని అర్థమయ్యాక ఏం చెయ్యాలో, పాలుపోవడం లేదు. తాగాలని వుంది. నాలిక పీకేస్తోంది.బార్‌లో అరువు పోస్తాడేమో అదుగుదామని వెళ్ళబోతుండగా ఎదురుగా కారాగింది.



కారులోంచి దిగిన వ్యక్తి బ్యాంక్‌లోకి నడిచాడు. ఆ వ్యక్తి సోమయాజి.

* * *

"నాన్నా!" అంటూ తనని చుట్టేసిన రాజా చేతులని సున్నితంగా వదిలించుకుని అడిగాడు సోమయాజి.

"బాగున్నావా రాజా!" ఆ స్వరంలో నిర్లిప్తత.

"నా సంగతికేం గాని, మీరెలా వున్నారు? ఇన్నాళ్ళు ఎక్కడున్నారు? ఎలా గడిపారు" ప్రేమగా అడిగాడు.

"నేను అజయ్ కంపెనీ మీద వేసిన దావా నెగ్గానురా! కొన్ని లక్షల ఆస్తి నా చేతికొచ్చింది" అతను అడిగిన దానికి జవాబివ్వకుండా చెప్పాడు సోమయాజి.

"మనం అదృష్టవంతులం నాన్నా!"

"మనం కాదు, నేను అదృష్టవంతుడిని. నిన్ను ఇంట్లోంచి వెళ్ళగొట్టాననే అపవాదు నాకు రాకుండా నువ్వే నన్ను ఇంట్లోంచి వెళ్ళగొట్టావు"

రాజా ముఖం ఎర్రబడింది.

"నీకు తెలుసో తెలియదో నా ఆస్తి పిత్రార్జితం కాదు. నిన్ను చట్టప్రకారం నేను దత్తత తీసుకోలేదు. నా స్వార్జితమైన ఈ ఆస్తి నా ఇష్ట ప్రకారం చేసుకునే హక్కు వుంది నాకు"

"నన్ను క్షమించు నాన్నా!" రాజా తలదించుకున్నాడు.

"నిన్ను క్షమించి మళ్ళీ నా ఇంట్లోకి రానిస్తే నన్ను నేను క్షమించుకోలేనురా! అందుకే ఆస్తి నా చేతికి వచ్చిన మరుక్షణం వృద్ధాశ్రమానికి చెందేలా వ్రాసేసాను. ఈ ఇల్లు నాది కాదు. కారు కూడా నాది కాదు. అద్దెకి తీసుకున్నవి. ఈ ప్రపంచంలో నాకెవరూ లేరు. నాలా కొడుకుల చేత నిర్లక్ష్యం చెయ్యబడిన వృద్ధులే నా సహోదరులు. రేపటినుంచి వాళ్ళతోనే కలిసి వుండబోతున్నాను" నిదానంగా స్పష్టంగా అన్న సోమయాజి మాటలకి రాజా ముఖం నల్లబడింది. అతను తలదించుకుని అక్కడనుంచి వెనుదిరిగాడు.

## ప్రియమణి పాపులారిటీ

ఈమధ్య ప్రియమణి తరుచూ వార్తల్లోకెక్కుతూనే వుంది. ఆమధ్య నేషనల్ అవార్డు గెల్చుకుని వార్తలకెక్కితే, ఇటీవల బికినీలో కనిపించి టాకాఫ్ ది ఇండస్ట్రీ అయింది. మణిరత్నం సినిమాలో వేషం వేయడం వల్ల కూడా పాపులారిటీ వస్తోందామెకి. తాజాగా ఆమె కన్నడ రంగానికి వెళ్తూ మరోసారి వార్తల్లోచ్చింది. ప్రియమణి తొలిసారిగా ఓ కన్నడ సినిమా చేస్తోందిప్పుడు. ఇది తెలుగులో విజయం సాధించిన 'రెడీ'కి రీమేక్‌ట. దీంతో అక్కడ కూడా విజయపతాకాన్ని ఎగరేస్తుందేమో!